క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు

నాగార్జునసాగర్ : తిరుమలగిరి(సాగర్) మండలంలోని యల్లాపురం గ్రామ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 40కుటుంబాలు సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఆయన తనయుడు జైవీర్‌రెడ్డి సమక్షంలో నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలోని ఆయన నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పెద్దవూర మండల మాజీ అధ్యక్షుడు శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమలగిరి (సాగర్) మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, లాలునాయక్, కొండల్, నాగేందర్, గోవిందు, లింగయ్య, వెంకన్న, పగడాల నాగరాజు, రావులపాటి సైదులు, దేవరకొండ రాజేందర్ ఉన్నారు.

శ్రీనివాసరెడ్డి ఆశయ సాధనకు కృషిచేయాలి



శ్రీనివాసరెడ్డి వర్ధంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : గాదె శ్రీనివాసరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని గాదె శ్రీనివాసరెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా రామచంద్రగూడంలోని ఆయన స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండాను నమ్ముకుని అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు సుబ్బారావు, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గాదె పద్మ, మల్లు గౌతంరెడ్డి, రవి నాయక్, మంగారెడ్డి, సత్యనారాయణరావు, రామ్మూర్తి, అయ్యూబ్, రాజు తదితరులున్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ చిలువేరి ప్రవీణకు డాక్టరేట్




త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ చిలువేరి ప్రవీణకు ఉస్మానియా యూనివర్సిటీ గురువారం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ప్రవీణ కరీంనగర్‌లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్రం విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె ఉస్మానియా ప్రొఫెసర్ లక్ష్మీ పర్యవేక్షణలో 'ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ త్రూ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ఏ కేస్ స్టడీ ఇన్ హైదరాబాద్' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్‌ను ప్రకటించింది. దీంతో ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు ప్రవీణను అభినందించారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మిర్యాలగూడ టౌన్ : జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బసవపున్నయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన జి.వెంకన్న, మనోజ్, మహేష్‌లను శాలువాలతో సత్కరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె అయూబ్, నియోజకవర్గ అధ్యక్షుడు మంద సైదులు, జర్నలిస్టులు నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఖాజానాజీముద్దీన్, రమేష్, రామకృష్ణ, నాగరాజు, అరుణ్, నాగేందర్ ఉన్నారు.

సాగర్ రిటైర్డ్ సీనియర్ ఇంజనీర్ అజంఅలీఖాన్ మృతి



అజంఅలీఖాన్ (ఫైల్)

నాగార్జునసాగర్ : సాగర్ ప్రాజెక్టు పునాది దశలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలో చేరి సీనియర్ ఇంజనీర్‌గా రిటైర్డ్‌గా అయిన అజం అలీఖాన్ (88) గురువారం హైదరాబాద్‌లో మృతి చెందారు. దీంతో ఆయన మృతికి అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

హాలియా : విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లను (వీఓఏ) ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు యడవెల్లి పాపయ్య, మండల అధ్యక్షుడు బరపాటి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీఓఏల ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఓఏలు వెంకన్నగౌడ్, సైదులు, రామచంద్రయ్య, మాసమ్మ, పుష్ప, విమలమ్మ, సౌమ్య, సైదమ్మ, సునీత ఉన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి



తిరుమలగిరిలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు

త్రిపురారం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎమ్మెల్యే నోముల భగత్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక నాయకులు, మహిళలతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించి కట్టెల పొయ్యిపై వంట చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలు కేంద్ర మొండి వైఖరిపై ప్రశ్నించాలని, ఎన్నికల కోసం ఇంటి ముందుకు వచ్చే నాయకులను ప్రజలు నిలదీయాలన్నారు. మనల్ని మనం కాపాడుకోవాలంటే బీఆర్‌ఎస్ పార్టీ పాలనలో కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ట్రికార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నరేందర్, కామర్ల జానయ్య, బైరం కృష్ణ, రామచంద్రయ్య, ధనలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరకొండ : కేంద్ర ప్రభుత్వం అడ్డూ అదుపు లేకుండా పెంచుతున్న ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని స్థానిక జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అన్నారు. గురువారం దేవరకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ ఎంపీపీ సుభాష్, వెంకటేశ్వర్లు, రహత్‌అలీ, విద్యావతి, పద్మ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చందంపేట : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌కృష్ణ, బాలవర్ధిరాజు, గిరి, మోహన్, మున్నయ్య పాల్గొన్నారు.

చింతపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఖాళీ సిలిండర్లతో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ధరల మీద ధరలు పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై భారం మోపుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నేనావత్ రాంబాబు నాయక్, కేసాని లింగారెడ్డి, రమావత్ దస్రూనాయక్, యుగేంధర్‌రెడ్డి, కుందూరు కళమ్మ, ధనమ్మ, తులసిరాం, బంగారి, రాజేశ్వరి, సాయి పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం వేములపల్లి, దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, నాగలక్ష్మి, వెంకట్‌రెడ్డి, రాజు, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, నాయకులు కట్టా మల్లేష్‌గౌడ్, భాస్కర్, శ్రీను, రాము, కృపాకర్‌రావు, శేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సైదులు పాల్గొన్నారు. దామరచర్లలో సింగిల్ విండో మాజీ చైర్మన్లు కుందూరు వీరకోటిరెడ్డి, పడిగపాటి కోటిరెడ్డి, జెడ్పీటీసీ లలితాహాతీరాం నాయక్, ఎంపీటీసీలు బాలలక్ష్మీసత్యనారాయణ, సైదిరెడ్డి పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ సేవ్యానాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బండి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కుర్ర పకీరానాయక్, రమావత్ బాలునాయక్, గుండా సీతరామయ్య, కార్యకర్తలు తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పెరిగిన నిత్యావసర ధరలకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రోడ్డుపై వంటవార్పు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ప్రధాన కార్యదర్శి తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ హరికృష్ణ నాయకులు వెంకట్‌రెడ్డి, నాసర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : గ్యాస్ ధరలు తగ్గించాలని మండల కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మహిళలు గ్యాస్ సిలిండర్లతో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఆదెపు రామలింగయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే బషీర్, నాయకులు మెండె సైదులుయాదవ్, శ్రీనివాస్, శివాజీ, రవి, మల్లిఖార్జున్, బాలవర్ధిరాజు, తుల్సా పాల్గొన్నారు.

డిండి : కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ ధరలను పెంచడంపై గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఎదుట బీఆర్‌ఎస్ మండల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, జంగారెడ్డి, మేకల సాయమ్మ, కాశన్న, వెంకటయ్య, శ్రీను, శ్రీనివాస్‌గౌడ్, తిర్పతయ్య, ఖలీం, సురేష్, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిరసువాడ శ్రీను, సైదమ్మశ్రీనివాస్, సర్పంచ్‌లు శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు చందూనాయక్, లచ్చిరెడ్డి, అరుణాప్రభాకర్‌రెడ్డి, యాదగిరి, కర్ణయ్య పాల్గొన్నారు.

గుర్రంపోడు : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దోటి చంద్రమౌళి, నాయకులు పోలె రామంచంద్రం, ముత్యాలు, నాగరాజు, వెంకటయ్య, సర్పంచ్‌లు కృష్ణప్రసాద్, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, మంగ్లీ, లక్ష్మమ్మ, పద్మమ్మ, కల్యాణి పాల్గొన్నారు.



త్రిపురారంలో రోడ్డుపై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే భగత్, మహిళలు



దేవరకొండ : ధర్నాలో మాట్లాడుతున్న అరుణ



మిర్యాలగూడ : వేములపల్లిలో..



అడవిదేవులపల్లిలో..



కొండమల్లేపల్లి : ధర్నా చేస్తున్న నాయకులు



పెద్దఅడిశర్లపల్లి : వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు

మిర్యాలగూడ : ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన 42మందికి, మిర్యాలగూడ మండలానికి చెందిన 29మందికి, దామరచర్ల మండలంలో 12మందికి, వేములపల్లి మండలంలో 11మందికి, మాడ్గులపల్లి మండలంలో ఏడుగురికి మొత్తం 101మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.50,52,500ల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, కుందూరు వీరకోటిరెడ్డి, అమరావతి సైదులు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మగ్దుం పాషా, మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఏడుకొండలు, రామకృష్ణ, నిరంజన్‌రెడ్డి, వజ్రం, లక్ష్మీనారాయణ, సుజాత, నాగలక్ష్మి, పద్మ, రమణయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



ధర్నాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉన్న జాతీయ నూతన విద్యావిధానాన్ని తక్షణమే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ చెన్నయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 70వేల మంది 40ఏళ్లుగా అంగన్‌వాడీలుగా పని చేస్తున్నారని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారితో సమానంగా వేతనాలను ఇవ్వాలన్నారు. వేసవిలో ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగానే సెలవులు ప్రకటించాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొందు పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు బి.నాగమణి, ప్రమీల, స్వరాజ్యం, రాధాబాయి, లక్ష్మి, విజయలక్ష్మి, పద్మ, మెండె వనజ, ఝాన్సీ, భారత, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేరెడుగొమ్ము మండలానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జెడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, లోకసాని తిరుపతయ్య, టీవీఎన్.రెడ్డి, రవీందర్, రహత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి

చింతపల్లి : బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని కుర్మేడు గ్రామంలో రూ.1.63కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. బీటీరోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఉజ్జిని విద్యాసాగర్ రావు, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, కుంభం శ్రీశైలం, పూల యాదయ్య, పరమేశ్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు మారం శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఎదుట వేతన సవరణ చేపట్టాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు విద్యుత్ శాఖ మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. పీఆర్సీ జేఏసీ పిలుపు సందర్భంగా 3, 4 తేదీల్లో నల్లగొండ సర్కిల్ కార్యాలయం వద్ద చేపట్టబోయో నిరసనకు విద్యుత్ ఉద్యోగులు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో 1104 యూనియన్ అధ్యక్షుడు సోమాచారి, 327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, అశోక్, ఉద్యోగులు భాస్కర్, నరసింహ, శ్రీకాంత్, మురళీమోహన్, పర్వతాలు, వెంకన్న, దామోదర్, ఝాన్సీ, ప్రమీల, జరీనా, భార్గవి, కవిత, ఫాతిమా తదితరులున్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మత్స్యకారుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల జరిగిన మత్స్యశాఖ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా సొసైటీ కార్యవర్గ సభ్యులకు నిర్వహించిన అభినందన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. నిడమనూరు మండలం ముకుందాపురం నుంచి మండల కేంద్రం మీదుగా చింతపల్లి మెయిన్ రోడ్డు వరకు త్వరలోనే డబుల్‌రోడ్డు నిర్మాణం చేపడతామని, జిల్లా మంత్రి సహకారంతో మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను ఆయన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్ రెడ్డి, అనుముల, పెద్దవూర మండలాల ఎంపీపీ సలహాదారులు ఆవుల పురుషోత్తంయాదవ్, చెన్ను సుందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జయరాంనాయక్, కౌన్సిలర్ రామకృష్ణ, నాయకులు అల్లి పెద్దిరాజు, జలీల్‌పాషా పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



కూలీలతో మాట్లాడుతున్న బాలూనాయక్

డిండి : బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రహమంతాపూర్, చెర్కుపల్లి గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తిరిగి ఇందిరమ్మ రాజ్యం తేవడానికి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అరాచక పాలనలో రైతులు, మహిళలు, కార్మికులు, నిరుద్యోగులు సంతోషంగా లేరని, వచ్చే ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మించే రిజర్వాయర్ల పనులను పూర్తి చేయడంలో సీఎం కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీను, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లక్పతినాయక్, శశిధర్‌రెడ్డి, శ్రీనువాసులు, గడ్డమీది సాయికుమార్, గిరి, మల్లేష్, వెంకటయ్య, లక్ష్మీ, తిర్పతినాయక్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న బాధిత మహిళ, బంధువులు

నిడమనూరు : తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలంటూ గురువారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బేబీరాణి అనే మహిళ బంధువులతో కలిసి ధర్నా చేసింది. వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కారంపూడి శ్రీనివాస్, మాడుగులపల్లికి చెందిన దర్శనం బేబీరాణి ఇద్దరూ ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. వారికి కూతురు పుట్టడంతో ఇద్దరి మధ్య దూరం పెరిగింది. దీంతో 2022లో బేబీరాణి మండల కేంద్రంలోని భర్త ఇంటి వద్ద ధర్నా చేసింది. అప్పుడు పోలీసులు, పెద్దల సమక్షంలో ఇరు కుటుంబాలను ఒప్పించారు. కాని భర్త తీసుకెళ్లకపోవడంతో గురువారం ఆ మహిళ బంధువులతో కలిసి మరోసారి ధర్నాకు దిగింది. దీంతో హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్ఐ శోభన్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని, రహదారిపై ధర్నా చేయొద్దంటూ మహిళకు నచ్చచెప్పి ధర్నా విరమింపజేశారు.

ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



హాలియా : మధారిగూడెంలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. గురువారం మండలంలోని కామేపల్లిలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రయ్య, ఉపసర్పంచ్ లింగస్వామి, వైద్యాధికారి రోహిత్‌రెడ్డి, సూపర్‌వైజర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

హాలియా : కంటి వెలుగు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. గురువారం అనుముల మండలంలోని మధారిగూడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కుందారపు సైదులుతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోళ్ల లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, మండల కోఆప్షన్ షేక్ మున్నా, ఉపసర్పంచ్ సాధన నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి రియాజ్, నాయకులు రిక్కల కొండారెడ్డి, మాజీ డైరెక్టర్ ఆవుల సైదులు యాదవ్, వెంకయ్య, అఫ్జల్, ప్రసాద్‌రెడ్డి, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, సైదులు, డీఈఓ సరోజ, ఫీల్డ్‌ఆఫీసర్ సైదులు, ఏఎన్ఎం జ్యోతి, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

వాహనదారులు నిబంధనలు పాటించాలి

కొండమల్లేపల్లి : వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని ఆర్టీసీ విభాగం ఎస్ఐ ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన వాహన తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. తనిఖీల్లో ఒక కారు, మూడు ఆటోలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శ్రీచైతన్య కాలేజీల గుర్తింపు రద్దుచేయాలి

దేవరకొండ : శ్రీ చైతన్య కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాలేజీ యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగిఉండాలి

త్రిపురారం : ప్రతిఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని అంజనపల్లి గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ జ్ఞానేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని లచ్యాతండాలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందంతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది, కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమావత్ అంజయ్యనాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, లింగానాయక్, వెంకటయ్య తదితరులున్నారు.

మతోన్మాద అరాచకాలను ప్రతిఘటించాలి

మిర్యాలగూడ అర్బన్ : బీజేపీ పాలిత రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలోనూ మతోన్మాద శక్తుల అరాచకాలు పెట్రేగిపోతున్నాయని పౌర సమాజం ఐక్యంగా ప్రతిఘటించాలని కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు, రాధిక, మల్లయ్య, పాపారావు, దేవయ్య తదితరులున్నారు.

పదోతరగతి అంతర్గత మూల్యాంకన పరిశీలన

మిర్యాలగూడ : మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల, పాములపాడు, ఇందుగుల గ్రామాల్లోని జెడ్పీ పాఠశాలలను గురువారం అంతర్గత మూల్యాంకణ మార్కులను జిల్లా టీమ్ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ టీమ్ సభ్యుడు బాణావత్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికితీయడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రాజెక్టు, రాత అంశాలు, పుస్తక సమీక్ష, లఘు పరీక్ష అనే నాలుగు అంశాల్లో విద్యార్థుల నైపుణ్యాలను ఉపాధ్యాయులు నమోదు చేయగా వాటిని పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు గుడిపాటి కోటయ్య, కొర్ర కృష్ణకాంత్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీను, యోగీశ్వర్, ఉపాధ్యాయులు రాములు, వెంకన్న, రామకృష్ణ, జాఫర్, శ్రీనివాస్‌రెడ్డి, మంగ్తా నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామ శివారులో గల సర్వే నంబర్ 13లోని 233 ఎకరాల 2గుంటల బంజరాయి భూమి ఆక్రమణలకు గురవుతుండడంతో గురువారం మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బోర్డు ఏర్పాటు చేసినట్లు, ఎవరైనా ఆ భూమిని ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఠాగూర్ రామకృష్ణ తెలిపారు.

నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలి



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

హాలియా : డాక్టర్ ధరావత్ ప్రీతి ఆత్మహత్యకు కారకులైన నిందితుడు సైఫ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని, అదే విధంగా నేనావత్ నవీన్‌నాయక్‌ను హత్య చేసిన హరహరకృష్ణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంగోతు భగవాన్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగోతు రవికుమార్ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమావత్ సక్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో వారి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో ప్రీతి, నవీన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన జేఏసీ సంఘం ర్యాలీకి కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి రవినాయక్, కోశాధికారి బాణావత్ సక్రునాయక్, డాక్టర్ అమృత్ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మేరావత్ మునినాయక్, గిరిజన ప్రజాసమాఖ్య జిల్లా అధ్యక్షుడు రమావత్ సర్దార్‌నాయక్, రమావత్ నాగేందర్‌నాయక్, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, మండల అధ్యక్షుడు సపావత్ పాండునాయక్, నాయకులు కొర్ర విజయ్‌నాయక్, మల్లిఖార్జున్, హరి, శ్రీను, ప్రదీప్, దత్తు, బాలు, బీమా, సైదా, శివకుమార్, సురేందర్, నరేష్ ఉన్నారు.